స్పందన ఫిర్యాదులను పరిష్కరించండి

జిల్లా ఎస్‌పి రవి ప్రకాష్

ప్రజాశక్తి - భీమవరం రూరల్

స్పందనలో వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్‌పి యు.రవిప్రకాష్ తెలిపారు. స్థానిక డిఎస్‌పి కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి రవిప్రకాష్, అడిషనల్ ఎస్‌పి సుబ్బరాజు జిల్లా నలు మూలలా ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి రవిప్రకాష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా తొమ్మిది ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. వాటిని పరిశీలించి వెంటనే పరిష్కరించాలని ఆయా పోలీస్ స్టేషన్లకు పంపించామని తెలిపారు.

అద్దె భవనాల్లో సచివాలయాలు..!

కోపల్లెలో చెట్టు కింద సచివాలయ సిబ్బంది విధులు - మౌలిక సదుపాయాల్లేక అవస్థలు

కోపల్లెలో చెట్టు కింద విధులు నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

ప్రజాశక్తి - కాళ్ల

ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యమంటూ ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినా క్షేత్ర స్థాయిలో అటు ప్రజలకు, ఇటు ఉద్యోగులకు ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయాల నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో నిర్లక్ష్యం కనిపిస్తోందని పలువురు విమర్శిస్తున్నారు. దీంతో సిబ్బంది అవస్థలు పడుతున్నారు.

ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 895 గ్రామ పంచాయతీలకు 1165 గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేశారు. ప్రతి సచివాలయంలోనూ 11 మంది ఉద్యోగుల చొప్పున 10,505 మంది పనిచేస్తున్నారు. వీరికి అదనంగా 20,149 మంది వాలంటీర్లు ఉన్నారు. అయితే ఇంత మంది సిబ్బంది పనిచేస్తున్నా చాలాచోట్ల సచివాలయాలకు సొంత భవనాలు లేవు. కొన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇరుకైన భవనాలు, ఫర్నీచర్ కొరత, మహిళా ఉద్యోగులకు కనీసం వాష్ రూమ్‌లు కూడా లేకపోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

మండలంలో గ్రామ సచివాలయాలు

మండలంలో 21 సచివాలయాలు ఉన్నాయి. వాటిలో 14 గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు పూర్తయ్యాయి. మరో ఏడు వివిధ దశల్లో ఉన్నాయి. బొండాడ, దొడ్డనపూడి-1, 2 గ్రామ సచివాలయాలు, ఎల్ఎన్.పురం, కోలనపల్లి, కాళ్ల-1, 2 గ్రామ సచివాలయాలు, కోపల్లె, ఏలూరుపాడు, జక్కరం, జువ్వలపాలెం గ్రామ సచివాలయాలు పూర్తయ్యాయి. ప్రాతాళ్లమెరక, మాలవానితిప్ప, బొండాడపేట గ్రామ సచివాలయాల భవన నిర్మాణాలు మాత్రమే పూర్తయి ప్రారంభోత్సవాలు జరిగాయి.

కాళ్లలోని రెండు సచివాలయాలు అద్దె భవనాల్లోనే..

కాళ్లలోని రెండు సచివాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. ఒక్కో సచివాలయానికి నెలకు ఎనిమిది వేల రూపాయల అద్దె చెల్లిస్తున్నారు. కాళ్ల 1, 2 సచివాలయాలు, దొడ్డనపూడి గ్రామ సచివాలయం-2 అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. నెలకు 4 వేల రూపాయల చొప్పున అద్దె చెల్లిస్తున్నారు. బిల్లులు రాకపోవడంతో సుమారు ఎనిమిది నెలల నుంచి అద్దె చెల్లించని పరిస్థితి నెలకొంది. పంచాయతీ నిధులు అద్దె చెల్లింపులకు వినియోగించడం పట్ల ప్రభుత్వం, అధికారుల తీరుపై ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అరకొర వసతులు..

అద్దె భవనాల్లో, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో నిర్వహిస్తున్న గ్రామ సచివాలయాల్లో సరైన మౌలిక వసతులు లేవు. దీంతో అరకొర వసతులతో సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు ఇబ్బందులు పడుతున్నారు. పలుచోట్ల ఇరుకు గదులు కావడంతో సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. కాళ్లలో పంచాయతీ భవనం లేకపోవడంతో సచివాలయంలోనే సర్పంచికి ఒక గదిని కేటాయించారు. అక్కడే పంచాయతీ కార్యదర్శి, విఆర్ఒ కూడా విధులు నిర్వహిస్తున్నారు. మూడు గదుల్లోనే ఉద్యోగులంతా సర్దుబాటు చేసుకుంటున్నారు. కాళ్లలో రెండో గ్రామ సచివాలయం పూర్తి కాకపోవడంతో అద్దె భవనంలోనే సేవలు సాగుతున్నాయి. దొడ్డనపూడి-2 గ్రామ సచివాలయం నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో అద్దె భవనంలో సచివాలయ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి.

కోపల్లెలో చెట్టు కిందే విధులు..

కోపల్లె సచివాలయ భవన నిర్మాణం పూర్తి కాకపోవడంతో బైరాజు భవనంలో ఒక గదిలో సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్ల సరిపోకపోవడంతో చెట్టు కింద విధులు నిర్వహించాల్సి పరిస్థితి నెలకొంది.

డిసెంబర్‌లోగా భవనాలు పూర్తి చేస్తాం

రమేష్ బాబు, పంచాయతీరాజ్ ఎఇ, కాళ్ల

మండలంలోని 21 గ్రామ సచివాలయాలకు 14 పూర్తయ్యాయి. ఏడు గ్రామ సచివాలయాలు వివిధ దశల్లో ఉన్నాయి. కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల నిర్మాణాలు అవి పూర్తికాలేదు. ఈ ఏడింటిలో ఆరు గ్రామ సచివాలయాలు 90 శాతం పనులు పూర్తయ్యాయి. మిగిలిన పనులు త్వరలో చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

పంచాయతీ నిధుల నుంచి చెల్లింపులు

ఎంవి.భాస్కరరావు, ఇఒపిఆర్‌డి, కాళ్ల

మండలంలో 14 సచివాలయ భవనాలు పూర్తయినా మూడు ప్రారంభమై విధులు నిర్వహిస్తున్నారు._మిగతా గ్రామ సచివాలయాల నిర్మాణ పనులు 90 శాతం పూర్తయ్యాయి. ఎలక్ట్రికల్, ఫర్నీచర్ ఇతర పనులు చేపట్టాల్సి ఉంది. కాళ్ల 1, 2 గ్రామ సచివాలయాలు, దొడ్డనపూడి-2 గ్రామ సచివాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అద్దె చెల్లింపులు పంచాయతీ నిధుల నుంచి చెల్లిస్తున్నాం.

కోపల్లెలో అద్దె భవనంలో కొనసాగుతున్న గ్రామ సచివాలయం

పూర్తికాని సచివాలయ భవన నిర్మాణ పనులు

పెనుమంట్ర : మహిళలకు బొట్టు పెట్టి ప్రచారం చేస్తున్న నేతలు

15న విజయవాడ బహిరంగ సభకు తరలిరండి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం

ప్రజాశక్తి - భీమవరం

ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే సిపిఎం భారీ బహిరంగ సభకు తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం విజ్ఞప్తి చేశారు. సిపిఎం రాష్ట్ర, జిల్లా వ్యాప్తంగా చేపట్టిన ప్రజారక్షణ భేరి యాత్రలు సోమవారంతో ముగిశాయని చెప్పారు. స్థానిక మెంటేవారితోటలోని సుందరయ్య భవన వద్ద ప్రచార భేరికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడించారు. నెల రోజుల నుంచి సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు ఎదుర్కొనే అనేక సమస్యలపై ప్రచారం చేశామన్నారు. జిల్లాలో 6 పట్టణాలు, 20 మండలాలు, 400 గ్రామాల్లో విస్తృతంగా ప్రజా ప్రణాళికతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరించామని తెలిపారు. ముగింపు సందర్భంగా విజయవాడలో బుధవారం పెద్ద ఎత్తున లక్షలాదిమందితో ప్రజా ప్రదర్శన, వేలాదిమందితో బ్రహ్మాండమైన రెడ్ కవాతు ఉంటుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కళ్లు తెరిపించేలా ఈ బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ సభలో సిపిఎం అఖిల భారత అగ్రనేతలు సీతారాం ఏచూరి, బివి.రాఘవులు పాల్గొంటారని తెలిపారు. రైతుల ధరలకు సరైన గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. కౌలు రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికులు, చేతి వృత్తిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమాజంలో సామాజిక న్యాయాన్ని కాపాడాలని, మహిళలు, దళితులు, గిరిజనులు, మైనార్టీలు, బలహీన వర్గాలకు రక్షణ కల్పించాలన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేస్తుంటే వైసిపి మద్దతు పలకడం దారుణమన్నారు. టిడిపి, జనసేన కూడా మోడీతో జతకట్టడం అంటే అధికారం కోసం రాష్ట్ర ప్రజలను మోసం చేయడమేనని విమర్శించారు. బిజెపి, వైసిపి ప్రభుత్వాలు కార్పొరేట్ల అనుకూలమైన విధానాలను అవలంబిస్తున్నాయని విమర్శించారు. వీటికి ప్రత్యామ్నాయంగా సిపిఎం ప్రజా ప్రణాళికను రూపొందించిందని తెలిపారు. సిపిఎం చేపట్టిన భారీ బహిరంగ సభకు ప్రజలందరూ తరలిరావాలని బలరాం విజ్ఞప్తి చేశారు. బలరాంతో పాటు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు, జిల్లా కమిటీ సభ్యులు కె.రాజా రామ్మోహన్ రాయ్, ఎం.వైకుంఠరావు, డి.పెద్దిరాజు, నాయకులు గంగరాజు పాల్గొన్నారు.

అసమానతలు లేని అభివృద్ధి నినాదంతో సిపిఎం చేపట్టిన ప్రజారక్షణ భేరి మహా ప్రదర్శన, బహిరంగ సభకు ప్రజలంతా తరలిరావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం అన్నారు. పట్టణంలోని మెంటేవారితోటలోని సుందరయ్య భవనంలో సోమవారం విజయవాడ బహిరంగ సభకు సంబంధించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి బలరాం మాట్లాడారు. ఈ నెల 15వ తేదీ బుధవారం విజయవాడలోని బిఆర్‌టిఎస్ రోడ్డు నుంచి ఉదయం 10 గంటలకు మహా ప్రదర్శన ప్రారంభమౌతుందని తెలిపారు. 11 గంటలకు ఎంబి స్టేడియం (అజిత్‌సింగ్ నగర్)లో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ముఖ్యవక్తలుగా సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరౌతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రదర్శన, సభ జరుగుతోందన్నారు. బిజెపి ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి తీరని అన్యాయం చేస్తోందన్నారు. బిజెపికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రానికి బిజెపి ఇంత అన్యాయం చేస్తున్నా వైసిపి ప్రభుత్వం మద్దతు పలకడం సిగ్గుచేటన్నారు. అలాగే టిడిపి, జనసేన కూడా బిజెపికి మద్దతు తెలపడం సరికాద న్నారు. ఇప్పటికైనా వారి వైఖరి మార్చు కోవా లన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే ఈ ప్రదర్శన, బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలని సిపిఎం తరపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న బలరాం

అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర కార్మిక చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు బి.వాసుదేవరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ నెల 15న చలో విజయవాడ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడారు. కేంద్రం ప్రభుత్వం ధరలను అరికట్టడంలో విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని మూసివేసి నిరుద్యోగాన్ని పెంచుతుందని, ప్రభుత్వ రంగాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.సత్యనారాయణ, కె.రమణ, అడబాల రాజు, వీరవెల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పెనుగొండ : ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరగనున్న ప్రజా రక్షణ భేరి సభను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. సోమవారం సిద్ధాంతంలో కార్మికులు, కర్షకుల ఆధ్వర్యంలో నేతలు వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని సిపిఎం మండల నాయకులు కప్పల రతన్‌రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. రతన్ రాజు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దోపిడీని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో గుటాల అంబేద్కర్, నల్లమిల్లి భాను, చిన్నం శివ, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

భీమవరం రూరల్ : అసమానతలు లేని అభివృద్ధి కోసం ప్రజారక్షణ భేరి ఈ నెల 15న జరగనున్న బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తుందూరు గ్రామం చిన్నపేటలో ఉపాధి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ప్రజా రక్షణ భేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని, ఉపాధి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ ఇంజేటి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో నిధులు తగ్గిస్తూ ఉపాధి కార్మికుల ఉపాధిని దెబ్బ కొడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో పాలపర్తి ప్రసన్న, మేటి మరియమ్మ పాల్గొన్నారు.

పెనుమంట్ర రూరల్: పొలమూరులో ప్రజా రక్షణ భేరి విజయవాడ సభకు మహిళలు తరలిరావాలని కోరుతూ సిపిఎం పొలమూరు శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి మహిళకు బొట్టు పెట్టి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో కేతా పద్మజ, భారతి పెచ్చెటి సత్యనారాయణ శాఖ కార్యదర్శి రాపాక ఆశీర్వాదం చింతపల్లి తిరుమలరావు పాల్గొన్నారు.

జాతీయ క్రీడాకారిణి కుసుమకు సత్కారం

ప్రజాశక్తి - వీరవాసరం

జాతీయ స్థాయిలో వీరవాసరం గ్రామానికి గుర్తింపు తెచ్చిన క్రీడాకారిణి కుసుమకు అన్ని విధాలా చేయూతనిస్తామని జెపి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, జెడ్‌పిటిసి గుండా జయప్రకాష్ నాయుడు అన్నారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి లాంగ్ జంప్ పోటీల్లో ద్వితీయ స్థానంలో నిలిచి రజత పతకం సాధించిన కుసుమను సోమవారం కాపు సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో సత్కరించారు. కాపు సర్వీస్ క్లబ్ అధ్యక్షుడు గుండా రామకృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జెడ్‌పిటిసి జయప్రకాష్ మాట్లాడుతూ గతం నుంచి వీరవాసరానికి క్రీడా రంగంలో ఎంతో పేరుందని, ఆ ఒరవడిని కుసుమ కొనసాగించడం అభినందనీయమని తెలిపారు. ఆమె కోచింగ్‌కు అవసరమైన సహాయ సహకారాలను జెపి ఫౌండేష్ అందజేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో కాపు వనిత క్లబ్ ప్రెసిడెంట్ బి.లక్ష్మీకళ్యాణి, యర్రంశెట్టి శీనయ్య, గుండా బాబు, కుంచే వేణు, కెవిఎల్.కుసుమ, తల్లి దుర్గాభవానీ పాల్గొన్నారు.

వీరవాసరంలో కుసుమను సత్కరిస్తున్న కాపు సర్వీస్ క్లబ్ సభ్యులు

భీమవరం వన్‌టౌన్ ఎస్‌ఐగా హనుమంతరావు

ప్రజాశక్తి - భీమవరంరూరల్

భీమవరం వన్‌టౌన్ ఎస్‌ఐగా హనుమంతరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో ప్రజలకు విశిష్ట సేవలందించి, ఫ్రెండ్లీ పోలీసుగా వ్యవహరించాలని అప్పుడే ప్రజల్లోనూ, ప్రభుత్వంలోనూ మంచి పేరు ఉంటుందని అన్నారు.

ఎంఎల్‌ఎకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎస్‌ఐ హనుమంతురావు

భూపంపిణీ తూతూమంత్రమే..!

జిల్లాలో 665 మందికి 693 ఎకరాల పంపిణీకి సన్నాహాలు

ప్రభుత్వ భూములు మూడు లక్షల ఎకరాలు ఉన్నట్లు లెక్కలు

జిల్లాలో రెండు లక్షల కుటుంబాలు భూమి లేని నిరుపేదలే

2003కు ముందు పంచిన భూముల్లో మూడొంతులు భూస్వాముల చేతుల్లోకే

ప్రభుత్వ భూములన్నీ సేకరించి పేదలకు పంపిణీ చేస్తేనే న్యాయం

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

భూపంపిణీ పేరుతో ప్రభుత్వం చేస్తున్న హడావుడి అంతా తూతూమంత్రమని తేలిపోయింది. జనాన్ని మభ్యపెట్టేందుకు చేస్తున్న భూపంపిణీ తప్ప.. పేదలకు న్యాయం చేసేందుకు కాదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఈ నెల 17న ఏలూరు జిల్లా నూజివీడులో భూపంపిణీకి సంబంధించి పట్టాలిచ్చేందుకు సిఎం పర్యటన ఖరారైంది. దీంతో అసలు జిల్లాలో ప్రభుత్వ భూములెన్ని ఉన్నాయి. భూపంపిణీ పేరుతో ప్రభుత్వం పేదలకు ఇస్తున్నదెంత, మిగిలిన భూముల పరిస్థితి ఏమిటనే చర్చ జనాల్లో మొదలైంది. ఏలూరు జిల్లాలో 15 రకాలకు చెందిన ప్రభుత్వ భూములు మూడు లక్షల ఎకరాల వరకూ ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. ప్రభుత్వ భూములన్నీ అత్యధికంగా బడాబాబులు, రాజకీయ నాయకుల కబ్జాలోనే ఉన్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమించుకున్న ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకునేందుకు గతంలోగాని, ప్రస్తుత ప్రభుత్వంగాని ఎటువంటి చర్యలూ తీసుకున్న దాఖలాల్లేవు. పేదలకు భూపంపిణీ చేస్తున్నట్లు ప్రభుత్వం గొప్పగా చెబుతున్నప్పటికీ అందులో ఏమాత్రం నిజాయతీ లేకుండా పోయిందనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఏలూరు జిల్లాలో ప్రభుత్వం పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన భూమి 752 ఎకరాలు. దీనిలో 665 మందికి 693 ఎకరాలు పంపిణీ చేసేందుకు ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు చేశారు. అంటే జిల్లాలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఒక శాతం భూమిని కూడా పేదలకు పంపిణీ చేయడం లేదని తేటతెల్లమవుతోంది. బడాబాబుల కనుసన్నల్లో లక్షలాది ఎకరాలు ఉండగా పేదలకు పంపిణీ చేసే భూమి 700 ఎకరాలు పైచిలుకు మాత్రమే. జిల్లాలో భూమిలేని నిరుపేద కుటుంబాలు రెండు లక్షల వరకూ ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అర్హులైన పేదలందరికీ భూపంపిణీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. పాలకులు మాత్రం తూతూమంత్రంగా ఏదో కొద్దిమందికి భూపంపిణీ చేసి మమ అన్పించేందుకు సన్నాహాలు చేస్తుండటంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ భూములన్నింటినీ స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని సిపిఎంతో సహా వామపక్షాలు, ప్రజాసంఘాలు కోరుతున్నాయి. 2003కు ముందు ఏలూరు జిల్లాలో 62 వేల ఎకరాల అసైన్డ్‌భూమి పంపిణీ జరిగినట్లు అధికారులు తేల్చారు. ఆ భూముల్లో మూడొంతుల భూమి బడాబాబుల చేతుల్లోకే చేరిపోయింది. నిరుపేదలంతా ఇంకా భూమి లేకుండానే ఉన్నారు. బడాబాబుల చేతుల్లో ఉన్న భూములన్నీ లబ్ధిదారుల పేరుమీదే ఉన్నాయి. ఆ భూములను తమకు అప్పగించాలని కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోకుండా బడాబాబులకు అనుకూలంగా చట్టాలు సైతం మార్చేసిన పరిస్థితి ఉంది. జిల్లాలోని దెందులూరు, దోసపాడు, కొవ్వలి, పోతునూరు వంటి గ్రామాల్లో 600 ఎకరాల భూములు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఆ భూములను ఎందుకు పంపిణీ చేయడం లేదో అర్థం కావడం లేదు. భూమి అనేది పేదలకు ఆస్తిగా ఉంటుంది. భూమి ఉంటే ఆర్థికంగా పేదలు పైకి ఎదిగే అవకాశం ఉంటుంది. అటువంటి భూపంపిణీ విషయంలో ప్రభుత్వాలు చేస్తున్న విన్యాసాలు కేవలం ఓట్లు కోసమనేనని స్పష్టమవుతోంది. ఇప్పటికైనా ప్రభుత్వం భూపంపిణీ విషయంలో పునరాలోచన చేసి, అర్హులైన పేద కుటుంబాలకు భూపంపిణీ జరిగేలా చర్యలు తీసుకోవాలి. అలాకాకుండా తూతూమంత్రంగా కొద్దిమందికి పట్టాలిచ్చి ఇదే భూపంపిణీ అంటూ హడావుడి చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితి ఉండదు. పేదలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

జిల్లాలో దళితులపై వరుస దాడులు

జిల్లా ఎస్‌సి, ఎస్‌టి మోనటరింగ్ కమిటీ సభ్యులు బాలకృష్ణ

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో దళితులపై వరుస దాడులు జరుగుతున్నాయని దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి, మోనటరింగ్ కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ విమర్శించారు. భీమవరంలో ఎస్‌సి, ఎస్‌టి మోనటరింగ్ కమిటీ సభ్యులు పొన్నమండ బాలకృష్ణ కార్యాలయంలో మాల మహానాడు అత్యవసర సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా గుమ్మాపు సూర్య వరప్రసాద్, రాష్ట్ర బహుజన సీనియర్ నాయకులు చింతపల్లి గురుప్రసాద్ హాజరై మాట్లాడారు. ఆకివీడు మండలం కాపవరంలో దళితులపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, అట్రాసిటీ కేసు నమోదు చేసి దోషులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో కేసులు నమోదు చేయడంలో జాప్యం జరుగుతోందని, దీనికి అధికారుల నిర్లక్ష్యమే కారణమని తెలిపారు. సమస్యను డిఆర్‌సి సమావేశంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సమావేశంలో పివి.రావు మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శులు గోడి పెద్దిరాజు, కుర్రపాటి వీరస్వామి, జిల్లా ఫుడ్ కమిటీ సభ్యులు సాలా అశోక్ సాలా నాని పాల్గొన్నారు.

మాట్లాతున్న ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనటరింగ్ కమిటీ సభ్యులు బాలకృష్ణ

సిపిఎం సానుభూతిపరుడు సుందరరావు మృతి

ప్రజాశక్తి - యలమంచిలి

మండలంలోని చించినాడ గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరుడు వడ్డి సుందరరావు(80) కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. సుందరరావు మృతదేహాన్ని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు, కెవిపిఎస్ మండల నాయకుడు గొల్ల ఏడుకొండలు శ్రీనివాస్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు తెన్నేటి స్టాలిన్ సందర్శించి ఎర్రజెండాను కప్పి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా కానేటి బాలరాజు మాట్లాడుతూ 1977-1980 మధ్యకాలంలో చించినాడ గ్రామంలోని భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన మహా పోరాటంలో నాయకత్వం వహించిన వారిలో సుందరరావు ఒకరని, ఆనాటి భూస్వాముల గుండాయిజానికి వారు బలయినప్పటికీ తప్పుడు కేసులను ఎంతో ధైర్య సాహసంతో సుందరరావు ఎదుర్కొని నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితో వారి కుమారులు రమేష్, చిట్టిబాబు, మనవళ్లు కూడా ఎల్లవేళలా సిపిఎం పోరాటాల్లోనూ, కార్యక్రమాల్లోనూ ఎంతో చైతన్యంగా పాల్గొంటుంటారని గుర్తు చేశారు. అనంతరం నిర్వహించిన సుందరరావు అంతిమయాత్రలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సుందరరావుకు జోహార్లు అర్పిస్తూ... వారి ఆశయాలను సాధిస్తామని నినదిస్తూ.. అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

సుందరరావు (ఫైల్)

ప్రముఖుల సంతాపం

సుందరరావు మృతి పట్ల సిపిఎం సీనియర్ నేత, మాజీ ఎంఎల్ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్), సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, ఆచంట మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్, సీనియర్ నాయకులు వనవల శ్రీరామమూర్తి, కేతా సూర్యారావు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బాతిరెడ్డి జార్జి, జవ్వాది శ్రీనివాస్ సంతాపం తెలిపారు.

'టిడ్కో గృహాల విషయంలో మాట తప్పిన జగన్'

ప్రజాశక్తి - పాలకొల్లు

టిడ్కో గృహాలు ఉచితమని చెప్పిన జగన్ మాట తప్పడమే కాకుండా బ్యాంకుల్లో తాకట్టు పెట్టారని పాలకొల్లు ఎంఎల్ఎ నిమ్మల రామానాయుడు అన్నారు. టిడ్కో లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఈ నెల 15వ నిర్వహించే పాలకొల్లు చూడు కార్యక్రమానికి లబ్ధిదారులు కుటుంబంతో సహా తరలిరావాలని కోరుతూ వార్డుల్లో నాలుగు రోజులపాటు ఆయన పాదయాత్ర చేశారు.

ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

ప్రజాశక్తి - భీమవరం

కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ తక్షణం రద్దు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె.భీమారావు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరువు పీడిత మండలాలను తక్షణమే ప్రకటించి యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ నెల 20, 21వ తేదీల్లో విజయవాడలో సిపిఐ చేపట్టిన 30 గంటల నిరసన దీక్ష విజయవంతం కోరుతూ భీమవరంలో సోమవారం సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, ఎం.సీతారాంప్రసాద్, కిలారి మల్లేశ్వరరావు, నాయకులు మల్లినీడి సత్యనారాయణ పాల్గొన్నారు.

15న కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - వీరవాసరం

ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ 2023-24 సంవత్సరానికి అండర్ - 14, 17 విభాగాల్లో బాలబాలిక కబడ్డీ జట్లు ఎంపిక నిర్వహిస్తున్నట్లు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి పిఎస్ఎన్.మల్లేశ్వరావు సోమవారం తెలిపారు. ఈ నెల 15న శృంగవృక్షం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్టు

తాడేపల్లిగూడెం :గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 23 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు పట్టణ ఎస్ఐ కె.సుధాకర్‌రెడ్డి తెలిపారు. తాడేపల్లిగూడెం పట్టణ శివారు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ఇద్దరు యువకులు గంజాయి కలిగి ఉన్నారన్న సమాచారం మేరకు ఆదివారం వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. గంజాయి తరలిస్తున్న షేక్ అక్బర్, ఓరుగంటి షాలేంరాజులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 23 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పంటబోదెలో వృద్ధురాలి మృతదేహం

ప్రజాశక్తి - పాలకొల్లు రూరల్

మండలంలోని పెద్ద మామిడిపల్లి పంచాయతీ చెరువు వద్ద ఉన్న పంట బోదెలో సోమవారం వృద్ధురాలి మృతదేహం లభ్యమైంది. మండలంలోని మల్లవరంలంకకు చెందిన దిడ్ల కమల (72)గా పోలీసులు గుర్తించారు. ఆమె మతిస్థిమితం లేక తొమ్మిదో తేదీ ఇంటి వద్ద నుంచి వెళ్లిపోయిందని తెలిపారు. మృతురాలి మనవడు దిడ్ల పండురాజు ఫిర్యాదు చేయగా పాలకొల్లు రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని బంధువులు గుర్తించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వారతిప్ప కాలువలో

మొగల్తూరు :మండలంలోని వారతిప్ప కాలువలో సోమవారం మృతదేహం లభ్యమైంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. భీమవరానికి చెందిన కడలి శశిరేఖ ఈ నెల పదో తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాక పోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారతిప్పలో లభ్యమైన మృతదేహం శశిరేఖదిగా గుర్తించినట్లు ఇన్‌ఛార్జి ఎస్ఐ గురవయ్య తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని ఆమె కుటుంబసభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి, ఒకరికి గాయాలు

భీమవరం రూరల్ :భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందగా, ఒకరు గాయాలపాలయ్యారు. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... తూర్పు గోదావరి జిల్లా మల్కిపురం గ్రామానికి చెందిన పెచ్చెట్టి సాయికుమార్ శేషాద్రి ఎక్స్‌ప్రెస్ దిగుతుండగా ప్రమాదవశాత్తు రైలు కింద పడి మృతి చెందాడు. మరొక వ్యక్తి ఉండి రోడ్డు గేటు దాటిన తర్వాత ఆత్మహత్య చేసుకొని ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. ఇతని వివరాలు తెలియాల్సి ఉంది. లంకపేట గ్రామానికి చెందిన శివ యనమదుర్రు వద్ద రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొని తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని 108లో ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
ఉద్యోగ అవకాశం
ఆఫీసు అసిస్టెంట్
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత:
ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తిచేసి కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలి.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును.
యాడ్స్ డిజైనర్:
ఏలూరు కేంద్రంగా పనిచేయుటకు కావలెను.
విద్యార్హత: ఏదైనా డిగ్రీ/ఇంటర్ పూర్తి చేసి,
తెలుగు, ఇంగ్లీషు టైపింగ్ వచ్చి పేజ్‌మేకర్/క్వార్క్ ఎక్స్‌ప్రెస్,
ఫోటోషాప్‌లలో ప్రావీణ్యం ఉన్నవారికి ప్రాధాన్యత.
అనుభవాన్ని బట్టి ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయండి
wgpraja@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 94900 99177, 94900 99186

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

కొమరవరంలో యువకుల మధ్య ఘర్షణ

పోలీసు పికెట్ ఏర్పాటు

తణుకురూరల్ :మండలంలోని కొమరవరంలో ఆదివారం రాత్రి దీపావళి పురస్కరించుకుని ఎస్‌సి సామాజిక తరగతి, కాపు సామాజిక తరగతికి చెందిన యువకుల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో వాటర్‌ట్యాంక్ వద్ద ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన యువకుల బైక్ ఆగిపోయింది. అక్కడే ఉన్న కాపు సామాజిక తరగతికి చెందిన వారు సుమారు 40 మంది తమ వీధుల్లో తిరుగుతున్నారేంటని ఎస్‌సి యువకులపై దాడి చేసినట్లు సమాచారం. దీంతో ఇరు సామాజిక తరగతుల వారు ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణలో ఎస్‌సి సామాజిక తరగతికి చెందిన ఇద్దరికి, కాపు సామాజిక తరగతికి చెందిన ఇద్దరికి గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న సర్పంచ్ కటకంటి రాజేష్ గొడవ సద్దుమణిగేలా చేశారు. గ్రామంలో ఘర్షణ జరుగుతున్న విషయం తెలుసుకున్న పోలీసులు పికెట్ ఏర్పాటు చేశారు.

తండ్రి పేరుతో పలు సేవా కార్యక్రమాలు

సూరిబాబు, సుబ్బరాజులకు పలువురి అభినందనలు

ప్రజాశక్తి - కాళ్ల

మండలంలోని జువ్వలపాలెం, మారంపల్లి గ్రామాల్లో తమ తండ్రి పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని జువ్వలపాలెం గ్రామస్తుడు (దాత) సరిపల్లి సూర్యనారాయణరాజు (సూరిబాబు) తెలిపారు. ప్రజాశక్తి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ తన తమ్ముడు సుబ్బరాజు తాను తమ ఆశయాలతో తమ తల్లి పుల్లమ్మ పుట్టిన ఊరు జువ్వలపాలెంలో, తమ తండ్రి పుట్టిన ఊరు మారంపల్లిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. జువ్వలపాలెం గ్రామంలో ప్రయాణికుల విశ్రాంతి భవనాన్ని సరిపల్లి జగన్నాథరాజు జ్ఞాపకార్థంగా ఆయన భార్య పుల్లమ్మ 1989లో నిర్మించారన్నారు. బస్టాండ్ శిథిలావస్థకు చేరడంతో పెరుగుతున్న రద్దీ, ప్రయాణికుల రాకపోకలకు అనువుగాను పునఃనిర్మాణం చేపట్టి పలు సౌకర్యాలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఒక ప్రజాశక్తితో ప్రయాణికుల విశ్రాంతి భవనం (బస్టాండ్)ను పునఃనిర్మించి వివిధ రంగులతో అందంగా తీర్చిదిద్దామన్నారు. సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బెంచీలు, గ్రిల్స్‌లను సుమారు రూ.లక్షతో ఏర్పాటు చేశామన్నారు. దీంతో బస్టాండ్ రూపు రేఖలు మారిపోయాయన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పండుగ సందర్భంగా 50 మందికి దుస్తులు పంపిణీ, అన్నసమారాధన నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఏడాది వేసవిలో మజ్జిగ చలివేంద్రం నిర్వహిస్తున్నామన్నారు.

బస్టాండ్ పున:నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సూర్యనారాయణరాజు

తాడేపల్లిగూడెం మండలం మారంపల్లి గ్రామంలో వైద్య కేంద్రం, కళ్యాణ మండపాన్ని తమ తండ్రి సరిపల్లి జగన్నాథరాజు పేరుతో నిర్మించి నిర్వహిస్తున్నామని తెలిపారు.

వైసిపివి కక్షపూరిత రాజకీయాలు : పితాని

ప్రజాశక్తి - పెనుమంట్ర

వైసిపి ప్రభుత్వం కక్షపూరిత రాజకీయాలు చేస్తుందని, నిరంకుశ వైఖరి అవలంభిస్తుందని మాజీ మంత్రి, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు పితాని సత్యనారాయణ అన్నారు. మండలంలోని నెలమూరు, ఓడూరు గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా టిడిపి, జనసేన ఆధ్వర్యంలో సోమవారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని సత్యనారాయణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగరాజు రామ్మోహన్‌రాజు, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి (బుల్లాలు), మండల కార్యదర్శి గూడూరి మురళి పాల్గొన్నారు.

మొగల్తూరు : మహిళల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యమని నియోజకవర్గ మహిళా కార్యదర్శి పాల దుర్గాభవాని అన్నారు. పంచాయతీ పరిధి గుంటకల్‌పాలెంలో సోమవారం నిర్వహించిన భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టో వివరించారు. ఈ కార్యక్రమంలో పాల గోపాలకృష్ణ, కొల్లాటి భోగరాజు, వాటాల నరసింహస్వామి, కుక్కల వెంకటసత్యనారాయణ, గుబ్బల సత్యనారాయణ, కడలి రామకృష్ణ పాల్గొన్నారు. ముత్యాలపల్లి చింతరేవు గ్రామంలో టిడిపి నాయకులు సోమవారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాగిడి రాంబాబు, కొల్లాటి బాలకృష్ణ,పెద్దసింగ్ నాగేశ్వరరావు, కొల్లాటి పెంటయ్య పాల్గొన్నారు.

కార్తీక మాసం..పెదగోపురంలో ప్రత్యేక ఏర్పాట్లు

పాలకొల్లు :ఈ నెల 14వ తేదీ నుంచి కార్తీక మాసం సందర్భంగా పాలకొల్లు క్షీరా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులకు రేపాక వారి సత్రంలో రోజు 1200 మందికి దేవస్థానం తరఫున ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు ఆలయ ఛైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఇఒ యాళ్ల సూర్యనారాయణ చెప్పారు. కార్తీక సోమవారాల్లో నాలుగు వేల మంది యాత్రికులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వివిధ స్వచ్ఛంద సంస్థలు ప్రసాదాలు, బాదంపాలు పంపిణీకి, యాత్రికులకు తాగునీరు, ప్రథమచికిత్సలకు ఏర్పాట్లు చేశారు. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికులకు శ్రీనివాస్ థియేటర్ నుంచి ఎఎంసి వరకు పార్కింగ్ సదుపాయం కల్పించారు

చెస్ శిక్షణ శిబిరం ప్రారంభం

భీమవరం రూరల్ :వెస్ట్ గోదావరి చెస్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో భీమవరం ఎల్‌హెచ్ టౌన్ హాలులో ఫ్రీ ఇంటర్నేషనల్ మాస్టర్ చెస్ కోచింగ్ క్యాంపు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ తన యుడు గ్రంధి రవితేజ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంధి రవితేజ, జిల్లా చదరంగం అసోసియేషన్ అధ్యక్షులు మాదాసు కిషోర్ మాట్లాడారు.

బొమ్మ తుపాకీతో బెదిరించి దోపిడీకి యత్నం

ముగ్గురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

ప్రజాశక్తి - తణుకు రూరల్

బొమ్మ తుపాకీ, చాకులతో బెదిరించి దోపిడి చేయబోయిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన నలుగురిని తణుకు రూరల్ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. వారి నుంచి నాలుగు సెల్‌ఫోన్లు, బొమ్మ తుపాకీ, రెండు చాకులు, నైలాన్ తాడు స్వాధీనం చేసుకున్నారు. తణుకు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో తాడేపల్లిగూడెం డిఎస్‌పి సి.శరత్‌రాజకుమార్ వివరాలు వెల్లడించారు. మండలంలోని వేల్పూరు బాలాజీ నగర్‌లో వృద్ధ దంపతులు బండా బాబూరావు, అతని భార్య నివాసం ఉంటున్నారు. ఈ నెల ఎనిమిదో తేదీ సాయంత్రం సుమారు 6.40 గంటలకు ముగ్గురు వ్యక్తులు వారి ఇంటికి వచ్చి కాలింగ్ బెల్ కొట్టగా గేట్ తీయడంతో ఒక చాకు, బొమ్మ పిస్టల్‌తో వారిని బెదిరించి ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నించారు. పెద్దాయన వారిని ఎదుర్కొనేందుకు ప్రయత్నిస్తుండగా చాకు తగిలి గాయమైంది. అతని భార్య పెద్దగా కేకలు వేయడంతో ముగ్గురు అక్కడినుంచి పారిపోయారు. దంపతులు తణుకు రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తులో భాగంగా వీరు ముగ్గురే కాకుండా మరో ఇద్దరు కూడా ఉన్నారని తెలిసింది. శనివారం నలుగురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశామని, ఐదో వ్యక్తి పరారీలో ఉన్నాడని, త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

దువ్వలో ఒక ఫర్నీచర్ తయారుచేసే కార్ఖానా ఉందని, యజమాని నార్త్ నుంచి వర్కర్స్‌ని తీసుకొచ్చి పనిలో పెట్టుకుని ఫర్నీచర్ వస్తువులు తయారీ చేయిస్తుంటారని చెప్పారు. దర్యాప్తులో గుర్తించిన ఐదుగురు వ్యక్తులు కూడా ఆ షాపులో పనికి వచ్చినవారేనన్నారు. అందులో ఇద్దరు వృద్ధుల ఇంట్లో ఫర్నీచర్ తయారు చేశారని, తరువాత మరో వ్యక్తి పాలిష్ చేయడానికి వచ్చారని చెప్పారు. వారు ఆ ఇంటి పరిస్థితిని గమనించి ఇద్దరూ వృద్ధులై ఉన్నారు సులభంగా దొంగతనం చేయవచ్చనే ఆలోచనతో వారిద్దరే దొంగతనానికి వస్తే గుర్తుపడతారని స్నేహితులు ముగ్గురిని రప్పించారన్నారు. వాళ్లు దూరంగా ఉండి ఆ ముగ్గురిని దొంగతనానికి పంపించారని తెలిపారు. ఆ ఇంటికి సీసీ కెమెరాలు, సోలార్ ఫెన్సింగ్ ఉందని, పకడ్బందీగా ఉండటంతో వారి ప్రయత్నం సఫలీకృతం కాలేదన్నారు. అరెస్టయిన వారిలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మహ్మద్ సాదిక్, ఉస్మాన్, షాహి ఆలం, మహ్మద్ హర్షద్ ఉన్నారని, వీరంతా 18 నుంచి 28 ఏళ్ల లోపు వారేనని, మరో బాల నిందితుడు పరారీలో ఉన్నాడని తెలిపారు. తణుకు రూరల్ సిఐ సిహెచ్.ఆంజనేయులు, ఎస్ఐ కె.చంద్రశేఖర్, హెడ్ కానిస్టేబుల్ కెవి.సుబ్బారావు, కానిస్టేబుల్స్ జె.అరుణ్‌కుమార్, మలకా శ్రీను, వి.మాధవరావు, ఆర్.శ్రీనులను జిల్లా ఎస్‌పి రవిప్రకాశ్, తాడేపల్లిగూడెం డిఎస్‌పి సి.శరత్‌రాజకుమార్ అభినందించారు. కేసును ఛేదించడంలో సహకరించిన పోలీసు సిబ్బందికి డిఎస్‌పి శరత్‌రాజకుమార్ రివార్డులు అందించారు.

పిల్లలకు బాణాసంచా అందిస్తున్న శ్రీవిద్య

పేద పిల్లలకు బాణాసంచా పంపిణీ

ప్రజాశక్తి - కాళ్ల

దీపావళి పండుగ సందర్భంగా పేద పిల్లలకు దీపావళి బాణాసంచా పంపిణీ ప్రతి ఏటా నిర్వహిస్తున్నామని మంతెన వెంకట సూర్యనారాయణరాజు సుభద్రయ్య ఫౌండేషన్ అధినేత మంతెన వెంకటరవివర్మ అన్నారు. భీమవరం డిఎస్‌పి బి.శ్రీనాథ్ సతీమణి శ్రీవిద్య చేతుల మీదుగా సుమారు వందమంది పేద పిల్లలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీపావళి బాణాసంచా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో భవ్య, మంతెన హిమదుర్గ, మంతెన ఉమాశ్రీలక్ష్మి, అమృత పాల్గొన్నారు.

15న విజయవాడలో ధర్నా

ప్రజాశక్తి - తణుకు రూరల్

విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15వ తేదీన విజయవాడలో ఎపిటిఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎపిటిఎఫ్ జిల్లా శాఖ ప్రధానకార్యదర్శి బివి.నారాయణ తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో తణుకు జోన్ సమావేశం జోనల్ కన్వీనర్ వి.రామమోహన్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.

నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి - పెనుమంట్ర

56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మార్టేరు గ్రంథాలయ శాఖాధికారి పిటి.శివకుమార్ సోమవారం తెలిపారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మార్టేరు శాఖ గ్రంథాలయంలో వ్యాసరచన, వక్తృత్వ, చిత్ర లేఖనం, పాటలు, జనరల్ నాలెడ్జ్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఉండి : ఈ నెల 14వ తేదీ నుంచి ఉండి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిసు_న్నట్లు గ్రంథాలయ అధికారి జక్కంపూడి వెంకటకృష్ణమూర్తి తెలిపారు.

గణపవరం : పిప్పర గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి నిర్వహించనున్న గ్రంథాలయ వారోత్సవాలను జిల్లా ఛైర్మన్ చీర్ల పద్మశ్రీ ప్రారంభిస్తారని గ్రంథ పాలకులు పి.రంగారావు తెలిపారు.

వీరవాసరం : ఈ నెల 14వ తేదీ నుంచి వీరవాసరం బోను పవిడయ్య, వీరమ్మ గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథ పాలకుడు బత్తుల హనుమంతురావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పోడూరు :మండలంలోని జిన్నూరులో శ్రీసీతారామరాజు విజ్ఞాన ప్రభా శాఖా గ్రంథాలయంలో ఈ నెల 14వ తేదీ నుంచి 20 వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ పాలకురాలు బత్తుల జోగారత్నం, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దండు కృష్ణంరాజు తెలిపారు.

నరసాపురం : ఈ నెల 14న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ప్రభుత్వ చీఫ్ విప్, ఎంఎల్ఎ ప్రసాదరాజు ప్రారంభిస్తారని గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కెజెఎస్ఎల్.కుమారి తెలిపారు.

ఆర్చరీ పోటీల్లో సుహాస్ ప్రతిభ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

విశ్వకవి స్కూల్ విద్యార్థి ఎం.సుహాస్ డెహ్రాడూన్‌లో జరిగిన ఆర్చరీ పోటీల్లో ఆల్‌ఇండియా స్టేట్ ఫస్ట్ సాధించడంతో పాటు, పాల్గొన్న మూడు క్యాటగిరిల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించడం అభినందనీయమని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో సుహాస్‌ను సోమవారం ఆయన అభినందించారు. విశ్వకవి డెరెక్టర్ పొట్లూరి రఘుబాబు మాట్లాడుతూ విశ్వకవి స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థిని గుంజన్‌శర్మ జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని తెలిపారు. సుహాస్‌కు రూ.50 వేలు, గుంజన్‌శర్మకు రూ.పది వేల నగదు బహుమతులను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ గ్రంధి శ్రీనివాస్ చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పూజిత, ప్రధానోపాధ్యాయులు రఘురాం, ఇన్‌ఛార్జి ప్రశాంతి, ప్రాజెక్ట్ గైడ్ ప్రకాష్, ఆర్చరీ కోచ్ సాహిత్ పాల్గొన్నారు.

సుహాస్‌ను అభినందిస్తున్న గ్రంధి శ్రీనివాస్

ఘనంగా ఎంఎల్ఎ రామరాజు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కాళ్ల

ఉండి ఎంఎల్ఎ మంతెన రామరాజు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని జక్కరంలో కాళ్ల మండల తెలుగు యువత అధ్యక్షులు మంతెన కోదండ రామరాజు ఇంటి వద్ద రామరాజు పుట్టిన రోజు వేడుకలు నిర్వ హించారు. ఎంఎల్ఎ అందుబాటులో లేక పోవడంతో ఆయన సోదరుడు మంతెన పెద నరసింహరాజు కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జివి.నాగేశ్వరరావు, పి.సత్యనారాయణరాజు, తోట ఫణిబాబు పాల్గొన్నారు.

కాళ్ల : కేక్ కట్ చేస్తున్న నరసింహరాజు

ఉండి : ఎంఎల్ఎ మంతెన రామరాజు పుట్టినరోజు వేడుకలను టిడిపి మండల అధ్యక్షులు కరిమెరక నాగరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు, సీనియర్ నాయకులు జుత్తిగ శ్రీనివాస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కాగిత మహంకాళి, ముదునూరి కృష్ణంరాజు, మంతెన సాయిలచ్చిరాజు, కందుల బలరాం, కట్టా రాంబాబు పాల్గొన్నారు.

చుక్కనశ్రీ సేవలు ఎనలేనివి

భీమవరం రూరల్ :శ్రీరామరాజ భూషణ సాహిత్య పరిషత్ కార్యదర్శిగా గురజాడ కళానికేతన్ నాయకులుగా ప్రముఖ రంగస్థల నటులు చుక్కనశ్రీ చేసిన సేవలు ఎనలేనివని పట్టణ కళాకారుల సంఘం కన్వీనర్ చెరుకువాడ రంగసాయి అన్నారు. పట్టణ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం చుక్కనశ్రీ సంతాప సభ నిర్వహించారు. త్యాగరాజ భక్త సభ సభ్యులు చెరుకువాడ వెంకట్రామయ్య, ప్రజా నాట్యమండలి సభ్యులు శ్రీనివాస్, ఎస్‌కె చాన్‌పాషా, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు శ్రీనివాసరావు మాట్లాడుతూ చుక్కనశ్రీ మరణం కళారంగానికే తీరని లోటన్నారు.

నేడు, రేపు చదరంగం పోటీలు

ప్రజాశక్తి - గణపవరం

గణపవరం డిగ్రీ కాలేజీలో ఈ నెల 14, 15 తేదీల్లో చదరంగం పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి తెలిపారు. పురుషులు, మహిళల విభాగంలో టోర్నమెంట్ నిర్వహిస్తామని చెప్పారు.

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 51/2023
Between:
వాది: తల్లిబోయిన నాగేశ్వరరావు
AND
ప్రతివాది: నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత
ప్రతివాది: నేరెళ్ళ రుక్మిణి సుజాత, W/o. నేరెళ్ళ వెంకట రామమోహనరావు, R/o. D.No. 17-74/3, చిలుకూరివారి వీధి, ఆకివీడు, ఆకివీడు మండలం.
వాది తరపు దాఖలు చేసిన ప్రతికా ప్రకటన U/O 5 రూల్ 20 CPC ప్రకారం
పై నెంబరు దావాలో ప్రతివాది కోర్టు వారి ద్వారా పలుమార్లు సమన్సు పంపినా తీసుకోనందున పత్రిక ప్రకటన ద్వారా సబ్స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు ది. 8-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై దావా నందు సమాధానం తెలుపవలెను. లేనియెడల మీపై పరోక్షముగా తీర్మానం చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.
అడబాల శ్రీనివాసరావు
భీమవరం అడ్వకేటు, భీమవరం
13-11-2023 సెల్: 9441169939

మహారాజశ్రీ భీమవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 1560/2023 in O.S. No. 51/2023
Between:
తల్లిబోయిన నాగేశ్వరరావు -పిటీషనర్/వాది
AND
నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత -రెస్పాండెంటు/ప్రతివాది
రెస్పాండెంటు/ప్రతివాది: నేరెళ్ళ వెంకట రుక్మిణి సుజాత, W/o. నేరెళ్ళ వెంకట రామ్మోహనరావు, R/o. D.No. 17-74/3, చిలుకూరివారి వీధి, ఆకివీడు టౌన్, ఆకివీడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, BJCJC.
పిటీషనరు/వాది తరపు దాఖలు చేసిన ప్రతికా ప్రకటన U/O 5 రూల్ 20 CPC ప్రకారం
పై నెంబరు పిటీషనులో రెస్పాండెంటు/ప్రతివాదికి శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపినా తీసుకోనందున పత్రికా ప్రకటన ద్వారా సబ్స్టిట్యూట్ సర్వీసు నిమిత్తం కోర్టు వారి ఉత్తర్వులు జారీ చేసినారు. కావున మీరు ది. 8-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని హాజరయ్యి పై పిటీషను నందు సమాధానం తెలుపవలెను. లేనియెడల మీపై పరోక్షముగా తీర్మానం చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.
అడబాల శ్రీనివాసరావు
భీమవరం అడ్వకేటు, భీమవరం
13-11-2023 సెల్: 9441169939

మహారాజశ్రీ అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. No. 79/2020 in O.S. No. 365/2009
బిట్వీన్:
M/s. శ్రీరామ్ చిట్స్ (P) Ltd., ఏలూరు బ్రాంచి ...డిక్రీ హోల్డర్
అండ్
K.D.A.Rama Krishna మరియు యితరులు ...జె.డి.అర్స్
యిందు పై నెంబరు ఇ.పి గ్రంథములో ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టులో వేలం వేయబడును. యావన్మంది పాటలో పాల్గొనవచ్చును. వేలము ది. 30-11-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పబ్లికేషన్ ద్వారా తెలియపర్చడమైనది.
షెడ్యూలు
West Godavari District, Eluru Mandal, Eluru Sub Registrar, Tangellamudi Village vacant site in R.S. No. 59/11 and an extent of 323-4-0 sq.yards out of full extent Ac. 4-08 cents bearing Door No. 1-114 bounded by:
EAST: 24 ft Road - 42.0 ft. **SOUTH:** Site of Polagani Gopala Krishna - 67.0 ft. **WEST:** Kadiyala Chandrayya and others site - 44.9 ft. **NORTH:** Bellamkonda Venkateswara Rao site - 67.3 ft.
Vacant site with all easementary rights.
DHR Value: Rs. 15,00,000/-
Amin Value: Rs. 50,00,000/-
(అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.N.R.GOPAL, Advocate
Eluru, Cell: 9949885456

In the Court of the Hon'ble VII Addl. District Judge Cum Family Court, Eluru
O.S. No. 171/2016
Between:
Sri Gullipalli Raju ...Plaintiff
AND
Smt. Lankapalli Vijaya Lakshmi and 3 others ...Defendants
పై నంబరు దావాలో D3 అయిన Sri Shahul Hameed Syed Baji, S/o. Ameer Syed Baji, R/o. D.No. 147-12, Pappu Towers Road, Nethaji Nagaram, B.D.Colony Gattu Down, Eluru City, Eluru Dist., D4 అయిన Smt. Sk.Sabina Parveen, W/o. Shahul Hameed Syed Baji, R/o. D.No. 147-12, Pappu Towers Road, Nethaji Nagaram, B.D.Colony Gattu Down, Eluru City, Eluru Dist. అను వారికి నోటీసులు అమలు కొరకు ది. 16-11-2023 వాయిదా అయివున్నది. సదరు వాయిదా రోజు పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గం॥లకు స్వయముగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
E.SRINIVASA BABU
ఏలూరు Advocate, Eluru
ది.11-11-2023 Ph: 08812-239498

జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లి., ఏలూరు
DCCB
కొయ్యలగూడెం శాఖ, ఏలూరు జిల్లా. ఫోన్: 08821-236250
వ్యవసాయేతర బంగారు నగల వేలం ప్రకటన
ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖాగా పెట్టి అప్పు తీసుకుని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించిననూ చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం ది. 27-11-2023 సోమవారం ఉదయం 11.00 గంటలకు బ్యాంకు ఆవరణలో బంగారు ఆభరణములు వేలం వేయబడును. వేలం వేసినా బకాయి రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగు చర్య తీసుకుని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ తెలిపిన ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలం నోటీసు వర్తిస్తుంది. నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికా ముఖమున చివరిగా తెలియజేయటమైనది.

వ.నెం.	ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు/ చిరునామా	బంగారు బరువు గ్రా॥లలో
1	13952	అబ్బు సత్యనారాయణ, S/o. పెద్ద జలమయ్య మంగపేట	8.000

షరతులు: 1. వేలములో పాల్గొనువారు రూ. 5,000/- (ఐదు వేల రూపాయలు) సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి సెక్యూరిటీ డిపాజిట్ వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. వేలంలో ఆభరణములు పొందినవారు సెక్యూరిటీ డిపాజిట్ మినహా మిగిలిన సొమ్ము చెల్లించి ఆభరణములను పొందవలెను. 2. ఏ స్థితిలోనైనా వేలం నిలుపుదల చేయుటకు గాని, వాయిదా వేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 3. వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేక తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. 4. బంగారు వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని బంగారు ఋణానికి సర్దుబాటు చేయగా మిగిలిన మొత్తాన్ని వారికి గల ఇతర ఋణములకు జమచేయబడును.
ప్రకటించిన తేది.14-11-2023 సం/- బ్రాంచి మేనేజర్

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURT AT HYDERABAD.
O.S.No. 2592 Of 2022
Between:
Union Bank of India, [A Govt. of India undertakingl [formerly]Andra Bank rep.by Manager, Credit Card Division Head Office, Koti, Sultan Bazar, Hyderabad. **...Plaintiff.**
AND
K.N.Satyanarayana, S/o Mr. Lakshmipathi Rao, Aged 61yrs, Occ: Govt. Service, FF3, Sri Datta Sai Towers, Chivatam-534216.
...Defendant
Whereas the above named Plaintiff has filed the above suit O.S.No 2592 of 2022 on the file of Hon'ble V Junior Civil Judge, City Civil Court, Hyderabad against you for recovery of due amount of Rs. 4,10,337.84 to your credit card ending with no. -3002. You are therefore directed to appear in person or through Advocate on 12.12.23 at 10.30a.m. to answer the suit, failing which the suit will be decided exparte. Take notice accordingly.
[AS PER THE COURT ORDER]
M.V.Nagaraj.
V.V.S.Annaram
Counsel for Plaintiffs.
H.No. 1-1-336/18,
Chikkadapalli, Hyderabad.
Cell:98496 66587